క్లుప్తంగా

తాగునీటి బోర్ల ప్రారంభం


రామయ్యపాలెంలో బోరును ప్రారంభిస్తున్న ఎంపీపీ అరుణ

జామి: మండలంలోని రామయ్యపాలెం, జి.శింగవరం గ్రామంలో తాగునీటి చేతి బోర్లను ఎంపీపీ సబ్బవరపు అరుణ గురు వారం ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ ఒక్కో బోరు ఏర్పాటుకు మండల పరిషత్ నిధులు రూ.80 వేలు చొప్పున ఖర్చు చేశామని చెప్పారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. రామయ్యపాలెం సర్పంచ్ పి.మణమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు జన్నేల సూరిదేముడు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ


పేదలకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న చంద్రశేఖర్

గంట్యాడ: మండలంలోని రావివలస, మురపాక గ్రామాల్లో 50 పేద కుటుంబాలకు విజయనగరానికి చెందిన మారుతీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆసంస్థ అధ్యక్షుడు గుత్తురు చంద్రశేఖర్ మాట్లాడుతూ పేదలకు చేయూతనివ్వడంలోనే నిజమైన సంతృప్తి ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలు చేపట్టాలని, వృద్ధులైన తల్లిదండ్రులను బాగా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాగరాజు, అప్పలస్వామి, రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బీఎల్‌ఓలకు శిక్షణ


విజినిగిరి సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ హేమంత్‌కుమార్

జామి: ఓటర్ల చేర్పులు, మార్పులు తదితర అంశాలపై బీఎల్‌ఓలకు ఆరురోజుల పాటు సచివాలయాల వారీగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ జి.హేమంత్‌కుమార్ తెలిపారు. విజినిగిరి, తానవరం, చింతాడ, తాండ్రంగి, జాగరం, జామి గ్రామ సచివాలయాలను గురువారం ఆయన సందర్శించారు. అక్కడి బీఎల్‌ఓలు, సచివాలయ సిబ్బందికి ఓటర్ల చేర్పులు, మార్పులు, క్లయిమ్స్ అప్‌డేషన్, రికార్డుల నిర్వహణపై శిక్షణ ఇచ్చారు.

ఆరోగ్యకార్యక్రమాల లక్ష్యాలను చేరుకోవాలి


రికార్డులను పరిశీలిస్తున్న డీఎంఓ మణి

జామి: వైద్యారోగ్యశాఖ నిర్దేశించిన ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యసాధనకు వైద్య సిబ్బంది కృషిచేయాలని జిల్లా మలేరియా అధికారి(డీఎంఓ) వై.మణి సూచించారు. స్థానిక పీహెచ్‌సీలో గురువారం ఆమె తనిఖీలు చేశారు. మందుల నిల్వలను, ల్యాబ్, ప్రసూతి గదిని పరిశీలించారు. అనంతరం ఆమె వైద్యసిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగామాట్లాడుతూ వైద్యారోగ్యశాఖ నిర్దేశించిన ఆరోగ్యకార్యక్రమాలు శతశాతం అమలయ్యేలా కృషిచేయాలన్నారు. విధిగా గ్రామాల్లో జ్వరపీడితులకు రక్తపరీక్షలు చేయాలని, మలేరియా, డెంగ్యూ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వైద్యాధికారి ఆర్.సామ్రాజ్యలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ ఎన్.అనిల్‌ప్రేమ్ కుమార్, సీహెచ్‌ఓ ఫ్లొరెన్స్ తదితరులు ఆమె వెంట ఉన్నారు.

మండల బడ్జెట్ ఆమోదం


వివరాలను వెల్లడిస్తున్న ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ సుదర్శనరావు

మెంటాడ(గజపతినగరం రూరల్): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక ఆధ్వర్యంలో 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మండల బడ్జెట్ సమావేశం గురువారం నిర్వహించారు. బడ్జెట్ వివరాలను కార్యాలయ సూప రింటెండెంట్ సుదర్శనరావు సభకు చదివి వినిపించగా, సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. 2023–24 సవరణ బడ్జెట్‌లో ఆదాయం రూ.2.50 కోట్లుగా, వ్యయం రూ.2.20 కోట్లుగా చూపించారు సభ్యులకు ఆమె తెలిపారు. అలాగే 2024–25 ఏడాదికి సంభందించి అంచనా బడ్జెట్‌ను రూ.3కోట్లుగా చూపించనున్నట్లు పేర్కొన్నారు. జెడ్పీటీసీ గార తవుడు, వైస్ ఎంపీపీలు దమయంతి, కర్రి దేవి పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి జగన్‌తోనే సాధ్యం

సంక్షేమంతో పాటు అన్నిరంగాల్లో అభివృద్ధి కొనసాగాలంటే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని, రానున్న ఎన్నికల్లోనూ జగన్‌ని సీఎం చేసుకోవాల్సిన అవసరం ఉందని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు ఇతర ప్రజాప్రతి నిధు లు, నాయకులు అన్నారు. ఎస్.కోట, గజపతినగరం, చీపు రుపల్లి నియోజకవర్గాల్లోని పలు సచివాలయాల పరిధిలో 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం గురువారం నిర్వహించారు. సంక్షేమ పథకాల వివరాలతో కూడి న బోర్డులను సచివాలయాల వద్ద ప్రదర్శించారు. స్థానిక నాయకులతో కలిసి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. గ్రామాల్లో సమస్యలపై గ్రామపెద్దలతో చర్చించారు. అనంతరం నాయకులు ఇంటింట ప్రచారం చేసి, పల్లెనిద్రచేశారు.

– సాక్షి నెట్‌వర్క్


వేపాడ: జాకేరులో ఇంటింట ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, నాయకులు


మెంటాడ(గజపతినగరం రూరల్): మరుపల్లిలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ జ్ఞాన దీపిక, జెడ్పీటీసీ తవుడు


గుర్ల: గరికివలసలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు సన్యాసినాయుడు, బంగారునాయుడు


చీపురుపల్లి: చీపురుపల్లి సచివాలయం-5 వద్ద పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ శిరీష, నాయకులు



కొత్తవలస: తుమ్మికాపల్లిలో మాట్లాడుతున్న వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు


జామి: అలమండ సచివాలయం-1 వద్ద పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ సరయు, ఎంపీపీ అరుణ, రవికుమార్


కొత్తవలస: తుమ్మికాపల్లిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు


ఎల్.కోట: రంగరాయపురంలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు


బొండపల్లి: గొల్లుపాలెంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ చలంనాయుడు, జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు


దత్తిరాజేరు: పెదమానాపురం సచివాలయం వద్ద పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



చీపురుపల్లిరూరల్(గరివిడి): కోడూరులో మాట్లాడుతున్న జెడ్పీటీసీ శ్రీనివాసరావు

గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ

- రూ.50 కోట్లతో గర్భాం గ్రామాన్ని అభివృద్ధి చేశాం
- జెడ్పీచైర్మన్ శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన

మెరకముడిదాం: గ్రామాల అభివృద్ధిపై వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని గర్భాం గ్రామంలో గురువారం 'వై ఏపీ నీడ్స్ జగన్' 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు సచివాల యం-1, రైతుభరోసా కేంద్రం-1 నూతన భవనాలను వా రు ప్రారంభించారు. సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి, గ్రామంలో స్థానిక నా యకులతో కలిసి వైఎస్సార్‌సీపీ జెండాను జెడ్పీ చైర్మన్, ఎంపీ ఎగురవేశారు. ఈసంద ర్భంగా నిర్వహించిన


సభలో మాట్లాడుతున్న జెడ్పీచైర్మన్ శ్రీనివాసరావు, వేదికపై ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

సభలో వారు మాట్లాడుతూ గర్భాం గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం రూ.50 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. ఈనిధులతో సీసీ రోడ్లు, డ్రైన్‌లు, బీటీ రోడ్లు, ప్రభుత్వ భవనా లు నిర్మించామని, గ్రామంలో 360 కుటుంబా లకు ఇళ్లు మంజూరు చేశామని చెప్పారు. ప్రజలకు ప్రభుత్వ సేవలన్నీ గ్రామాల్లోనే అందించాలనే ఉద్దేశంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గ్రామసచి వాలయ వ్యవస్థను నెలకొల్పారని


సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన

అన్నారు. సంక్షేమం, అభివృద్ధికి సీఎం జగన్ సమ ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎస్.వి.రమణరాజు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాడ్డి వేణుగోపాలరావు, పార్టీ మండల అధ్యక్షుడు కోట్ల విశ్వేశ్వరరావు, నాయకులు కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్, బూర్లెనరేష్‌కుమార్, స్థానిక సర్పంచ్ గాబ్రియల్, నాయకులు తాడ్డి సత్యనారాయణ, తాడ్డి చంద్రశేఖర్, సత్తారు జగన్‌మోహన్‌రావు, సత్తారు శ్రీనివాసరావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

డిసెంబర్ 15 నుంచి 'ఆడుదాం ఆంధ్రా'

కొత్తవలస: జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో డిసెంబర్ 15వ తేదీ నుంచి మండలంలో 'ఆడుదాం-ఆంధ్రా' క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు సెట్విజ్ సీఈఓ రాంగోపాల్ తెలిపారు. ఈపోటీల నిర్వహణపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని సచివాలయ సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయులకు గురువారం అవగాహన కల్పించారు. వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, బ్యాడ్మింటన్, ఖోఖో ఆటలను ప్రతీ సచివాలయం పరిధిలో 15 ఏళ్ల నిండిన యువతీ, యువకులకు వేర్వేరుగా నిర్వహించాలని సూచించారు. క్రీడల్లో పాల్గొనాలనుకునే వారు తమ పేర్లను సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు. గేమ్స్ నిర్వహణపై వలంటీర్లు, పీఈటీలకు శిక్షణ ఇస్తామన్నారు. ఎంపీడీఓ వై.పద్మజ, పీడీ కె.కృష్ణంరాజు పాల్గొన్నారు.



కొత్తవలస: మాట్లాడుతున్న సెట్విజ్ సీఈఓ రాంగోపాల్

అవగాహన

వేపాడ: 'ఆడుదాం ఆంధ్ర' క్రీడాపోటీలను విజ యవంతం చేయాలని సెట్విజ్ సీఈఓ రాంగో పాల్, క్రీడా ప్రాధికార సంస్థ జిల్లా కోచ్ శ్రీనివాసరా వు కోరారు. పోటీల నిర్వహణపై మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు స్థానిక ఎంపీడీ ఓ కార్యాలయంలో గురువారం అవగాహన కల్పించారు. ఈఓపీఆర్డీ ఉమ, పీఈటీలు, పీడీలు పాల్గొన్నారు.

గడప గడపకూ సంక్షేమం

చీపురుపల్లి: గడప గడపకూ సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి మాత్రమేనని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. చీపు రుపల్లి మేజర్ పంచాయతీలోని సచివాలయం-4పరిధిలో విజయాకాలనీ, బెల్లాన వీధి, లావేరురోడ్ తదితర ప్రాంతాల్లో గురువారం సాయంత్రం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. నాయకులు ప్రతీ ఇంటికి వెళ్లి ఆ కుటుంబానికి ప్రభుత్వం అందజేసిన పథకాలను వివరించారు. పారదర్శకంగా పథకాలు అందిస్తూ, సుపరిపాలన సాగిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.


మహిళకు సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న నాయకులు

వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, బెల్లాన వంశీకృష్ణ, పతివాడ రాజారావు, ఇప్పిలి గోవింద, మల్లెంపూడి శ్రీనివాసనావు, లోకేష్, దాలయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు పిల్లపేటలో నాగులచవితి సంబరాలు

చీపురుపల్లి: స్థానిక మేజర్ పంచాయతీ పరిధిలోని పిల్లపేటలో నాగులచవితి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ ప్రతినిధులు సువ్వా డ అప్పలనాయుడు, మహంతి ఉమ, గంట్యాడ బుజ్జి, సతివాడ అప్పారావు, సతివాడ ఆదికృష్ణ, లెంక లక్ష్మణ, కొణితల బంగారునాయుడు, రుత్తల సత్యం గురువారం తెలిపారు. ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా గ్రామ పెద్దల సహకారంతో శుక్రవారం సాయంత్రం 5 గంటలకు సంబరాలు ప్రారంభమవుతాయని తెలిపారు. బల్ల వేషాలు, పులివేషాలు, కోలాటం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని చెప్పారు.

గ్రంథాలయ ఉద్యమకర్తలకు నివాళి


చీపురుపల్లి: గ్రంథాలయ ఉద్యమకర్తల చిత్రపటాల వద్ద నివాళి అర్పిస్తున్న విద్యార్థులు


జామి: వ్యాసరచన పోటీలకు హాజరైన విద్యార్థులు


కొత్తవలస: వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు


లక్కవరపుకోట: ఎల్.కోట గ్రంథాలయంలో పుస్తకప్రదర్శన


గజపతినగరం: గ్రంథాలయ ఉద్యమకర్తల చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు


చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడిలో గ్రంథాలయ ఉద్యమకర్తలకు నివాళులర్పిస్తున్న విద్యార్థులు

లక్కవరపుకోట/చీపురుపల్లిరూరల్(గరివిడి)/గజపతినగరం/ చీపురుపల్లి: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఎల్.కోట, గరివిడి, గజపతినగరం, చీపురుపల్లి శాఖా గ్రంథాల యాల్లో లైబ్రేరియన్‌ల ఆధ్వర్యంలో గ్రంథాలయ ఉద్యమకారులకు గురువారం ఘన నివాళి అర్పించారు. గ్రంథాలయ ఉద్యమకర్తలు అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణం, ఎస్.ఆర్ రంగనాథన్ చిత్రపటాలకు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. లైబ్రేరియన్‌లు మేరీరాణి, ఎం.ఉషారాణి, వైస్వప్న,ఎ.బుచ్చింనాయుడు తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

కొత్తవలస/ జామి: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కొత్తవలస, జామి ఉన్నత పాఠశాలల్లో లైబ్రేరియన్‌లు ఎం.రామలక్ష్మి, ఎస్.సోమునాయుడు ఆధ్వర్యంలో 'మాదక ద్రవ్యాలు- దుష్ప్రభావాలు' అనే అంశంపై 6,7,8,9వ తరగతి విద్యార్థులకు గురువారం వ్యాసరచన పోటీలు నిర్వహించా రు. విజేతలకు వారోత్సవాల ముగింపు రోజున బహుమతులు అందజేస్తామని చెప్పారు.

ఆదిలోనే హంసపాదు

బొండపల్లి: తెలుగుదేశం- జనసేన పార్టీల పొత్తుకు గజపతినగరం నియోజకవర్గంలో ఆదిలోనే హంస పాదు ఎదురైంది. టీడీపీ- జనసేన ఉమ్మడి కార్యాచరణ, ఆత్మీయ సమావేశం మండ లంలోని గరుడుబిల్లి జంక్షన్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో గురువారం జరిగింది. సమావేశానికి టీడీపీ నియోజకవర్గ పరిశీలకుడు పాసర్ల ప్రసాదరావు, మాజీ ఎమ్మెల్యే కె.ఏ.నాయుడు, ఆ పార్టీకి చెందిన అన్ని మండలాల ముఖ్యనాయకులు హాజరయ్యారు. అలాగే జనసేన నుంచి నియోజ కవర్గ కో-ఆర్డినేటర్ మర్రాపు సురేష్‌తో పాటు ఆ పార్టీ పీఏసీ సభ్యురాలు, మాజీ మంత్రి పడాల అరుణ పాల్గొన్నారు. ఈరెండు పార్టీల నుంచి దాదాపు 30 మంది నాయకులు హాజరయ్యారు. అయితే గత రెండు శాసనసభ ఎన్నికల నాటి నుంచి టీడీపీ కార్యక్రమాలను నియోజ కవర్గంలో విస్తృతంగా నిర్వహిస్తూ వస్తున్న ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ, ఆయన వర్గానికి చెందిన నాయకులు ఎవరూ ఈ సమావేశానికి హాజరుకాకపోవడం చర్చనీయాంశమైంది. టీడీపీ- జనసేన తొలి సమావేశంలోనే ఐక్యత కొరవడిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. తొలి సమావేశానికే ఇలా అయితే ఇక ప్రజల్లోకి వెళ్లి ఉమ్మడి కార్యాచరణను వివరించేదెలా అనే గుసగుసలు ఆ పార్టీల శ్రేణుల నుంచే వినిపిస్తున్నాయి.

అథ్లెటిక్స్‌లో సత్తాచాటిన గురుకుల విద్యార్థులు


రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులతో ప్రిన్సిపాల్ ఫ్లోరెన్స్, ఉపాధ్యాయినులు

వేపాడ: స్కూల్ గేమ్స్‌ఫెడరేషన్ జిల్లాస్థాయి అండర్-19 అథ్లెటిక్స్ పోటీల్లో బాలికల విభాగంలో వేపాడ గురుకుల పాఠశాల విద్యార్థినులు సత్తా చాటారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్ స్టేడియంలో బుధవారం జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలు నిర్వహించారు. 3 కిలోమీటర్ల రన్నింగ్‌లో విద్యార్థిని నీహారిక, 3 కిలోమీటర్ల వాక్‌రేస్‌లో కీర్తి, జావెలిన్ త్రోలో శిరీష, డిస్క్ త్రోలో జానకి ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థినులను, వారికి శిక్షణ ఇచ్చిన పీఈటీ అరుణ, పీడీ ఆదిలక్ష్మిని ప్రిన్సిపాల్ ఫ్లోరెన్స్, ఉపాధ్యాయినులు గురువారం అభినందించారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

శృంగవరపుకోట: స్థానిక పుణ్యగిరి రోడ్డులోని మహాశాస్త మణికంఠస్వామి ఆలయంలో గురువారం రాత్రి అయ్యప్ప సేవా సంఘం నేతృత్వంలో నిర్వహించిన మహాశాస్త అయ్యప్ప పడిపూజా కన్నుల పండువగా సాగింది. ఉదయం నుంచి సుప్రభాతాలు, అభిషేకాలు, లక్షబిల్వార్చన, హోమాలు, నారాయణసేవ వంటి కార్యక్రమాలు సాయంత్రం వరకు సాగాయి. సాయంత్రం అయ్యప్పకు అష్టాదశ సోపానాలతో కూడిన పడి ఏర్పాటు చేసి, స్వాములంతా పూజలు చేశారు. అలాగే సీతారాంపురంలో కొత్తగా నిర్మించిన అయ్యప్ప ఆలయంలో పడిపూజ నిర్వహించారు.

కొట్యాడలో..

లక్కవరపుకోట: మండలంలోని కొట్యాడ గ్రామ సమీపంలోని గరికపాటి లే అవుట్‌లో గురువారం రాత్రి అయ్యప్పస్వామి అంబులం పూజను గరికపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కొట్యాడ, తలారి, ఖాసాపేట, లక్కవరపుకోట, వీరభద్రపేట తదితర గ్రామాలకు చెందిన అయ్యప్పమాలధారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


ఎస్.కోటలో అయ్యప్ప పడిపూజకు హాజరైన స్వాములు

నేడు కంచమ్మతల్లి జాతర

మెరకముడిదాం: నాగుల చవితి పర్వదినం నేపథ్యంలోమండలంలోని కొండలావేరు సమీపంలో బోడి కొండపై కంచమ్మతల్లి జాతర శుక్రవారం నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సర్వం సిద్ధం చేశారు. జాతరకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలిరానున్న నేపథ్యంలో బుధరాయవలస ఎస్‌ఐ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు. జాతరకు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు హాజరుకానున్నారు.

రుద్రాభిషేకం

కొత్తవలస: మండలంలోని తుమ్మికాపల్లి గేటు సమీపంలోని ఓం సదనం ఆశ్రమంలో 108 శివ లింగాలకు వేదపండితులు అంపోలు ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం రుద్రాభిషేకం నిర్వహించారు. కార్తీకమాసం సందర్భంగా రోజూ సాయంత్రం అభిషేకాలు, విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు ఉమామహేశ్వరరావు తెలిపారు.


శివలింగాలకు అభిషేకం చేస్తున్న వేదపండితులు

వృద్ధురాలు అదృశ్యం


పైడమ్మ (ఫైల్)

కొత్తవలస: మండలంలోని 202 కాలనీకి చెందిన వృద్ధురాలు సి.పైడమ్మ(70) ఈనెల 11వ తేదీ నుంచి కనిపించడం లేదని ఆమె చెల్లెల కుమారుడు అప్పలనారాయణ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బుధవారం రాత్రి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్‌ఐ జనార్దన్ కేసు నమోదు చేశారు. ఎస్‌ఐ తెలిపిన వివరాలు.. ఈనెల 11వ తేదీన ఉదయం పైడమ్మ తన ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆరోజు నుంచి బంధువులు, తెలిసిన వారి ఇళ్లకు వెళ్లి వెతికినా కనిపించలేదని అప్పలనారాయణ ఫిర్యాదులో పేర్కొన్నారు. వృద్ధురాలి పైడమ్మ కోసం గాలింపు చర్యలు ప్రారంభించామని ఎస్‌ఐ చెప్పారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

హెచ్‌ఐవీపై అవగాహన అవసరం

గంట్యాడ: హెచ్‌ఐవీపై అంతా అవగాహన కలిగి ఉండాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జగన్నాథరావు అన్నారు. హెచ్‌ఐవీపై చైల్డ్ ఫండ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో కొఠారుబిల్లి జంక్షన్‌లో విద్యార్థులతో కలిసి గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ హెచ్‌ఐవీ అంటువ్యాధికాదని, హెచ్‌ఐవీ బాధితులపై వివక్ష తగదని చెప్పారు. చైల్డ్ ఫండ్ ఇండియా సంస్థ ప్రతినిధులు రాముునా యుడు, రమేష్‌నాయుడు, శివ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
విజయనగరం
9951602843
Office mail : vzmadvt@gmail.com